PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 101 | 22 బుధవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా: అంబటి రాంబాబు



గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటిఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నగుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గలానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చదుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

# దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం



ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పర్యాదాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఐ వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.



## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

నియోజకవర్గంలో పంచదార్ల కొండపై



కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స
కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని వెల్లడి
స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి దోపిడీ చేస్తున్నారని ఆరోపణంచదార్ల కొండల దోపిడీపై తాము ప్రశ్నిస్తుంటే కూటమి నేతలు ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన కొండలను దోచుకుంటున్న కూటమి నేతలకు ఆ దేవుడి పాపం తప్పక తగులుతుందని, శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేపటి కల్లా పంచదార్ల కొండపై మైనింగ్ వాహనాలు కనిపిస్తే అక్రమ మైనింగ్ ఆపే వరకు నడిరోడ్డుపైనే ధర్నాలు చేస్తామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని బొత్స స్పష్టం చేశారు.

### మంగళగిరిలో నారా లోకేశ్ 7.30 గంటల నాన్ స్టాప్

# 'పట్టా'భిషేకం...

- మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ
- 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమానికి శ్రీకారం
- సుమారు 7.30 గంటల పాటు నిలబడే పట్టాలు అందించిన మంత్రి లోకేశ్
- లబ్ధిదారులకు పట్టాతో పాటు నూతన వస్త్రాలు బహూకరణ



మంగళగిరి నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం మంగళగిరిలో ఓ పండుగలా జరిగింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాయతరాయంగా కొనసాగింది. లబ్ధిదారుల 'పట్టా'భిషేకం అనదగ్గ ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు ఏడున్నర గంటల పాటు నిలబడే ఉండడం విశేషం. ప్రతి లబ్ధిదారుడికి ఆయనే స్వయంగా పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

### సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి

# అక్రమ మైనింగ్ చూడాలి..!

- నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స
- కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని వెల్లడి
- స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి దోపిడీ చేస్తున్నారని ఆరోపణ

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో ఉన్న ఫణిగిరి కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 'ఛలో పంచదార్ల' పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివచ్చి పంచదార్ల కొండలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... పంచదార్ల కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి ఈ కొండలను దారుణంగా దోపిడీ చేస్తున్నారని, ఇది చిన్న చిన్న వ్యక్తులు చేస్తున్న అక్రమ మైనింగ్ కాదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి పెద్దలకు కళ్లు ఉంటే ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను వచ్చి చూడాలి. ఈ ధర్మ పోరాటం ప్రజా ఉద్యమంలా మారకముందే జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. పంచదార్ల కొండల దోపిడీపై తాము ప్రశ్నిస్తుంటే కూటమి నేతలు ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన కొండలను దోచుకుంటున్న కూటమి నేతలకు ఆ దేవుడి పాపం తప్పక తగులుతుందని, శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేపటి కల్లా పంచదార్ల కొండపై మైనింగ్ వాహనాలు కనిపిస్తే అక్రమ మైనింగ్ ఆపే వరకు నడిరోడ్డుపైనే ధర్నాలు చేస్తామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని బొత్స స్పష్టం చేశారు.



# గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా...



గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటిఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయ పరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు.

...మిగతా 2లో...

## పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

- పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్


(ప్రజా సీమ) :

అమెరికా–ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికా–ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.

## బాలకృష్ణకు గాయం.. స్పందించిన సీఎం చంద్రబాబు

- 111 సినిమా షూటింగ్‌లో బాలకృష్ణకు గాయం
- బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం చంద్రబాబు
- ఆయనది అలుపెరగని స్ఫూర్తి అంటూ ఎక్స్‌లో పోస్ట్

ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు షూటింగ్ సెట్‌లో స్వల్ప గాయాలయ్యాయి. ఈ వార్త తెలుసు కున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ మేరకు మంగళవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందిం చారు. "సెట్‌లో బాలకృష్ణ గారికి గాయ మైందని తెలిసి ఆయనతో మాట్లాడాను.



...మిగతా 2లో...

# సంపాదకీయం

## ఉరుముతున్న యుద్ధమేఘాలు

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు.

అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

## నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఎల్‌ఓసిలు మంజూరు

### ముగ్గురుకి రూ.2,62,390 లక్షలు

మార్టూరు జూలై 21 (ప్రజా సీమ) :

నియోజకవర్గంలోని ముగ్గురు నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం మంజూరైంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కార్యాలయం ఈ మేరకు ఎల్‌వోసీలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేసింది. యద్దనపూడి మండలం సురవరపు పల్లి గ్రామానికి చెందిన మండలపు సుబ్బయమ్మకు నరసరావుపేటలోని వేంకటేశ్వర నర్సింగ్ హోమ్‌లో చికిత్స నిమిత్తం రూ.49,319లు మంజూరు చేశారు.మార్టూరు మండలం లక్కవరం చెందిన మైలపాటి వెంకటశివయ్యకు రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం గుంటూరులోని నుహా హాస్పిటల్స్‌లో చికిత్స కోసం రూ.60,483లు మంజూరయ్యాయి. అలాగే ఇంకొల్లు మండలం వంకాయలపాడుకు చెందిన వంకాయలపాటి సన్నీకి రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కాగా గుంటూరులోని సమత హాస్పిటల్స్‌లో చికిత్స నిమిత్తం అత్యధికంగా రూ.1,52,588లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియోజకవర్గంలో నిరుపేద రోగులకు అత్యవసర వైద్యసాయం అందించడంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.



# రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కీలక ముందడుగు

**-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీ అమలు దిశగా సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ

పిఠాపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) నిర్మాణం దిశగా కీలక పురోగతి నమోదైంది. ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీ మేరకు ప్రతిపాదిత బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియ వేగం పుంజుకుంది.శనివారం విజయవాడ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ రమణారావు నేతృత్వంలో రైల్వే, రోడ్లు--భవనాల శాఖ, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు ప్రతిపాదిత ప్రాంతంలో సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణ స్థలం, అప్రోచ్ రోడ్లు, భూసేకరణ అవసరాలు, యుటిలిటీల మార్పిడి తదితర సాంకేతిక అంశాలను పరిశీలించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరిన నేపథ్యంలో ఈ ప్రక్రియ ముందుకు సాగుతోంది.ఈ సందర్భంగా రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ రమణారావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, నిర్మాణానికి అవసరమైన నిధులను పూర్తిగా కేంద్రమే సమకూరుస్తుందని తెలిపారు.ప్రాజెక్టుకు సంబంధించిన సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను (ఎస్టిమేట్లు) త్వరగా సిద్ధం చేసి రైల్వే శాఖకు అందజేయాలని సూచించారు. అనంతరం అన్ని అంచనాలను సమీకరించి సమగ్ర నివేదికను రైల్వే బోర్డుకు పంపించి పరిపాలనా, సాంకేతిక అనుమతులు




పొందేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే క్రాసింగ్ వద్ద ప్రజలకు సురక్షితమైన, అంతరాయం లేని రాకపోకలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (ఎస్ఎస్ఈ) అప్పలరాజు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసన్న, రోడ్లు--భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లోవరాజు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి

(ప్రజా సీమ) ::

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు.

...మిగతా 2లో...



## నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళాలో 41 మందికి ఉద్యోగాలు - మరో 30 మంది తదుపరి ఇంటర్వ్యూకు ఎంపిక

మార్కాపురం, జూలై 21 (ప్రజా సీమ) ::

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం దివ్యాంగులు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 25 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు.మొత్తం 170 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 41 మంది వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరో 30 మంది దివ్యాంగులు తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం విశేషం.
ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఏం. కంచిబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల ఒక నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకుని యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎం. వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇబ్రహీం, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్‌మెంట్ అధికారి టి. నాధన్, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మంగళగిరిలో నారా లోకేశ్ 7.30 గంటల నాన్ స్టాప్ 'పట్టా'భిషేకం

మొదటిపేజీ తరువాయి

పట్టా పత్రాలతో పాటు లబ్ధిదారులందరికీ నూతన వస్త్రాలను కూడా మంత్రి లోకేశ్ బహూకరించారు. సుదీర్ఘ సమయం పాటు ఒకేచోట నిలబడి ఓపికగా పట్టాలు పంపిణీ చేయడంపై కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, ప్రజలు ప్రశంసలు తెలిపారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి

నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## బాలకృష్ణకు గాయం.. స్పందించిన సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఆయనది అలుపెరగని స్ఫూర్తి. త్వరలోనే మళ్లీ షూటింగ్‌కు హాజరవుతారు. త్వరగా కోలుకోండి" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.ప్రస్తుతం కాకినాడలో 'చీదీఖ111' చిత్ర షూటింగ్ జరుగుతోంది. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలోని ఒక యాక్షన్ సన్నివేశంలో పాల్గొన్నప్పుడు బాలకృష్ణ కండరానికి గాయమైంది. అయితే ఇది చిన్న గాయమేనని, స్వల్ప చికిత్సతో ఆయన త్వరలోనే కోలుకుంటారని చిత్రబృందం స్పష్టం చేసింది.ఈ విషయం తెలియగానే కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ కూడా బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అభిమానులు, శ్రేయోభిలాషులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు మద్దతుగా సందేశాలు పంపుతున్నారు. బాలకృష్ణ పూర్తిగా కోలుకున్న వెంటనే సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానుంది.

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా...

మొదటిపేజీ తరువాయి

మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవినేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పదీసి కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

ప్రజాసీమ

# తల్లిదండ్రుల చరవాణిలో లీప్ యాప్ డౌన్లోడ్ చేయించాలి,


### మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి: ఎంఈవో అబ్దుల్ సత్తార్

**కంభం. జూలై 21 (ప్రజా సీమ):**

పాఠశాల విద్యార్థులతల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో లీప్యాప్డౌన్లోడ్చేసి

లాగిన్అయ్యేలా యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (మెగా పిటిఎం 3.1)ను ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) అబ్దుల్ సత్తార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి ప్రాథమికతరగతులవిద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ.. చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరీక్షించి అభ్యసన సామర్థ్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు అభ్యసనంపై చూపుతున్న ఆసక్తి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంఈవో, జూలై 24న జరిగే మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల అభ్యసన పురోగతి, పాఠశాలఅభివృద్ధికార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు పూర్తిఅవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లీప్ యాప్ డౌన్‌లోడ్ చేయించి, వారి పేరుతో విజయవంతంగా లాగిన్ అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,సదరు ప్రక్రియలో తల్లికి వందనం నగదు జమవివరాలనుపరిశీలించవచ్చని చెప్పారు. లాగిన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగాపనిచేయాలనిసూచించారు. ఎ ాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించిన ఎంఈవో, ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన విద్యా సహకారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ,పాఠశాలవాతావరణంపై సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో , విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ వంట సిబ్బందిని అభినందించారు. ప్రతి రోజు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలనిసూచించారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని ప్రతి పాఠశాలలో అలంకరణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రదర్శనలు, తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలతో పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.





## అర్ధవీడు మండల ఎంఈఓ-1 గా నియమితులైన వై.వి రావుకు ఘన సన్మానం

**కంభం. జూలై 21 (ప్రజా సీమ):**

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్గావిధులునిర్వహిస్తున్న వై. వెంకటేశ్వరరావు, అర్ధవీడు మండల ఎంఈఓ-1 ఎఫ్ ఏ సి గా నియమితులైన సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతరబృందంవై.వెంకటేశ్వరరావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పదోన్నతి పట్ల హర్షంవ్యక్తంచేసినఉపాధ్యాయులు,ఎంఈవోవైవెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఉజ్వల భవిష్యత్తుకై ఆకాంక్షించారు.



## మోక్షగుండం మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

**బేస్తవారిపేట. జులై 21 (ప్రజా సీమ):**

మోక్షగుండంమరియుపందిళ్లపల్లి గ్రామాల్లో మండలవ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట వేసిన రైతులు తప్పకుండా ఈ- పంట నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పథకాల లబ్ధి కొరకు పంట నమోదు కొలమానం అని రైతులకి తెలిపారు. కంది, పత్తి,సజ్జ, మిరప ,నువ్వులు, మినుము ,వరి పంటలు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం నందు రైతులు స్వతహాగా గడువులోపు(పత్తి పంటకు 24/07/2026 చివరి తేదీ)నమోదు చేసుకోవాలని పంటలవారిగా ప్రీమియం వివరాలను రైతులకు వివరించారు. ఎల్నినోను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు రైతులు వాణిజ్య పంటలు కాకుండా నీటి ఎద్దడిని తట్టుకునే పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. యూరియా మరియు డిఏపి ఎరువులు పక్కదారి పట్టకుండా, విచక్షణ రహితంగా వాడకుండా ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి బెట్ట పరిస్థితులను అధిగమించడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ గురించి ఏపీ సీఎన్ ఎఫ్ ప్రతినిధి ఎం వెలుగొండయ్య మాట్లాడుతూ విత్తన గుళి కలు,కషాయాల తయారీ మరియు ఉపయోగల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ గణేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పుట్టా శ్రీ లక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# 24 గంటల్లోనే దొంగతనం కేసు ఛేదించిన చందోలు పోలీసులు

### ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో చోరీ.. రూ.2.23 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం

**బాపట్ల, జూలై 21 (ప్రజా సీమ):**

చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రూ. 2.23 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను చందోలు ఎస్ఐ కె. మాధవరావు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్లపాలెం గ్రామానికి చెందిన ముచ్చు సుబ్బారావమ్మ ఈ నెల 8న ఇంటికి తాళం వేసి వరి నాట్ల పనుల కోసం నల్గొండకు వెళ్లింది. ఈ నెల 19న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి, ఇంట్లో ఉన్న 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడును అపహరించారు. బాధితురాలు 20న చందోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చంద్రమౌళి సూచనలతో, బాపట్ల రూరల్ సీఐ బి. హరికృష్ణ పర్యవేక్షణలో, ఎస్ఐ కె. మాధవరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా మంగళవారం పిట్టలవానిపాలెం ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద బాధితురాలి గ్రామానికే చెందిన పిట్టు వెంకట శివారెడ్డి (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ. 2,23,000 విలువైన 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రాథమిక విచారణలో నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది. కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ కె. మాధవరావు, హెడ్ కానిస్టేబుళ్లు వాకా శ్రీనివాసరావు, డి. సోమయ్య, హోంగార్డు రామకృష్ణలను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. మాధవరావు మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.




## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.. సైబర్ ఉచ్చులో పడొద్దు: ఎస్ఐ బసవరాజు

**తర్లుపాడు జూలై 21 (ప్రజా సీమ):**

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎస్ఐ బసవరాజు మంగళవారం సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం ఆడ, మగ సమానం

### పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై కలెక్టర్ రాజబాబు సమీక్ష -- అక్రమ లింగ నిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు

**ఒంగోలు, జూలై 21(ప్రజా సీమ):**

లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి అక్రమాలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజబాబు హెచ్చరించారు.

మంగళవారం ప్రకాశం భవన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ పి. రాజబాబు అధ్యక్షత వహించగా, జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన, ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం--1994 అమలును సమీక్షించినట్లు తెలిపారు. స్కానింగ్ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు అవసరమైన చోట డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్న మండలాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్కానింగ్ కేంద్రాల్లో సేవల రేట్ల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడపిల్లల పట్ల వివక్ష, మూఢనమ్మకాలు, సామాజిక అపోహలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని వైద్యశాఖ ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయాలని, భ్రూణహత్యలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీ, పురుషులు సమాజంలో సమానమేనని, ప్రతి ఆడ శిశువు జననం కుటుంబానికే కాక సమాజానికీ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు, కొత్త కేంద్రాల అనుమతులు, రెన్యువల్స్, మోడిఫికేషన్లపై వివరించారు. టంగుటూరు మరియు మద్రిపూడి మండలాల్లో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నందున అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బెల్లం నర్సింహారావు, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి కె.ఏ. రాజు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు ఎస్‌బీఐ రుణ సహకారంతో నూతన ఆటోల పంపిణీ

### రుణమేళా ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్న ఎన్డిఏ ప్రభుత్వం

### - నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట, జులై 21 (ప్రజా సీమ):**

ఈ నెల 17న నరసరావుపేటలో నిర్వహించిన భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ (రుణ వితరణ) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట క్రిస్టియన్‌పాలెంలోని ఐదుగురు లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణ సహకారంతో నూతన సిఎన్జి ఆటోరిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం రుణ సహకారంతో ఆటోలు పొందిన లబ్ధిదారులతో కలిసి క్రిస్టియన్ పాలెం నుంచి పల్నాడు బస్టాండ్ సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జూలై 17న నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించిన క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద రుణమేళాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ఆ కార్యక్రమంలో సుమారు 1.03 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 3,216 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. చిరు, చిన్న వ్యాపారులు, కౌలు రైతులు, వ్యవసాయదారులు, పండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు, చిన్న కిరాణా దుకాణాల యజమానులు తదితరులు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు భద్రత లేదా గ్యారంటీ లేకుండానే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి బదులుగా బ్యాంకులే ప్రజల వద్దకు చేరే విధంగా ఆర్థిక సేవలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. క్రిస్టియన్‌పాలెంలో మొత్తం 19 ఆటోలకు రుణాలు మంజూరు చేయగా తొలి విడతగా 5 ఆటోలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆటో డ్రైవర్లను యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఎస్‌బీఐ ద్వారా రూ. 686 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంస్థ సామాజిక బాధ్యత నిధుల కింద రూ. 1 కోటి మంజూరు చేసి లింగముంట్లలోని ఒక పాఠశాలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# హోంమంత్రిగా వంగలపూడి అనిత పూర్తిగా విఫలం







**- కూటమి పాలనలో మహిళలకు కరువైన భద్రత**

**- రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు - అంబేద్కర్ రాజ్యంగమే ముద్దు**

**- వైకాపా ఆధ్వర్యంలో మదనపల్లెలో నిరసన**

మదనపల్లె (ప్రజా సీమ)

గుంటూరులో మహిళను వివస్త్రను చేసి టీడీపీ నాయకులు వేధించిన ఘటనను ఖండిస్తూ మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మదనపల్లె టౌన్ గొల్లపల్లి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె వైయస్సార్సిపి మహిళ విభాగం మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. మహిళలపై జరుగుతున్న దాష్టికాలకు నిరసనగా కూటమి ప్రభుత్వం,సిఎం చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.భారత రాజ్యాంగాన్ని రచించిన మీకు అవమానం జరిగే విధంగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి పాలకులకు కనువిప్పు కలగాలని అంబేద్కర్ ను కోరుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుతో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కూటమి పాలనలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్,టీటీడీ చైర్మన్ బిఆర్.నాయుడు,సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం,గుంటూరు ఎమ్మెల్యే నాసిర్ అహమ్మద్,మంత్రి సంధ్యారాణి కుమారుడు ,పీఏపైన వచ్చిన ఆరోపణలు ,హిందూపురం ఆసుపత్రిలో మహిళ కార్మికురాలి ఘటన,మచ్చుమర్రి బాలిక,తుని చిన్నారి అదృశ్యం ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయన్నారు.కావలి ఘటన,ఆముదాలవలస కెజిబివి ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు.ఇటీవల బద్వేలు,గుంటూరు జిల్లాల్లో మహిళలపై జరిగిన దాడులు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.మహిళల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరించిన కొంతమంది కూటమి నాయకులను చట్టరీత్యా శిక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందన్నారు.అనంతరం పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ మహిళలపై నేరాల జాతీయ సగటు 64.6 కాగా,ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 74-75 వరకు నమోదు కావడంతో రాష్ట్రంలో మహిళల భద్రత ఎంత దారుణంగా క్షీణించిందో స్పష్టంగా తెలియజేస్తోం దన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించి, నిందితులపై వేగవంతమైన దర్యాప్తు చేపట్టి,ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బాధిత మహిళలకు తక్షణ న్యాయం,భద్రత,గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల వెనుక అధికార కూటమి నాయకుల ప్రమేయం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని,పైగా బాధితులపైనే కేసులు నమోదు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.మహిళల ఆత్మగౌరవాన్ని,భద్రతను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుండ్లూరి షమీమ్ అస్లాం,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా,బీరంగి రేవతి,తంబళ్లపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దేవిరెడ్డి పద్మజా రెడ్డి,శారదా రెడ్డి,నాగమణి,మంజుల,వినుతా బాయి,ధనలక్ష్మి,అమ్మాజాన్,మదనపల్లె నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు మేరీ కిషోర్,డిష్ కుమారి,నక్క రమాదేవి,షెహనాజ్,మొబీనా సలీం,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి విఎస్.రెడ్డి,మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా,లియాఖత్ అలీ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చుక్కా అంజనప్ప,కొండుపల్లి ప్రసాద్ బాబు,బయ్యారెడ్డి,ఎన్.ఇర్ఫాన్,నాగరాజ రెడ్డి,కొత్తపల్లి మహేశ్,ఈశ్వర్ నాయక్,సుధాకర్,వేణుగోపాల్,మాధవ రెడ్డి,యూనస్ ,బొమ్మిశెట్టి మధు,ఎన్.నవాజ్ ,శ్రీనివాసులు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చరణ్,నూర్ మొహియుద్దీన్ ఖాన్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి , నా నీ ర్ , ము జీ బ్ , ఆ న ం ద్ , షేక్ జబి,సాధిక్,సమద్ మరియు అన్నమయ్య జిల్లాలోని ఓపీలేరు, తంబళ్లపల్లె, రాయచోటి,పుంగనూ రు,మదనపల్లె నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మహిళా విభాగం నాయకురాలు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించడం సబబు కాదు

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయన్ ఆగ్రహం**

మదనపల్లె (ప్రజా సీమ)

: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విజయన్ మాట్లాడుతూ దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు,యువకులు,నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.ఈ ఘటనకు నిరసనగా అన్నమయ్య జిల్లా ఎస్టేట్ గొల్లపల్లి సర్కిల్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసుతోపాటు జిల్లా నాయకులు,యువకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.




## గొల్లప్రోలులో పురుగుమందుల దుకాణాల తనిఖీ - షోకాజ్ నోటీసులు జారీ.

కాకినాడ జిల్లాప్రజా సీమ

గొల్లప్రోలు మండలంలోని గొల్లప్రోలు గ్రామంలో ఉన్న శ్రీ హనుమాన్ ట్రేడర్స్తో పాటు ఇతర పురుగుమందుల దుకాణాలను పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారులు జోగురాజు మరియు కె.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా దుకాణాల్లో ఉన్న పురుగుమందుల నిల్వలు (స్టాక్) రికార్డులకు అనుగుణంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, అమ్మకాల నమోదులో ఒకే రైతు పేరుపై అధిక పరిమాణంలో స్టాక్ బిల్లులు నమోదు చేసినట్లు గుర్తించి సంబంధిత దుకాణ యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ అంశంపై పూర్తి వివరాలను సంబంధిత రైతుల వివరాలు, ఆధార్ నంబర్లతో సహా వెంటనే సమర్పించాలని అధికారులు ఆదేశించారు.అదేవిధంగా, నిషేధిత కలుపు మందు పేరాకాట్ (పారాక్వాట్ )ను ఎవరైనా విక్రయించినట్లు గుర్తిస్తే క్రిమిసంహారక చట్టం ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# రెండవ రోజు కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

**- ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి**

**- మదనపల్లె సబ్ రిజిష్ట్రార్ కార్యాలయంలో స్తంభించిన సేవలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రెండవ రోజు మదనపల్లెలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెన్ డౌన్ నిరసన కొనసాగించారు.దీంతో మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సేవలు స్తంభించాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రైవేటీకరణ,రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం నాయకులతోపాటు పలువురు మాట్లాడుతూ జీవో నెంబర్ 396ను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.అలాగే ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని కోరారు.శతాబ్ద కాలానికిపైగా దస్తావేజు లేఖరులు,స్టాంపు వెండర్లుకు ఉపాధితో డిటిపి ఆపరేటర్లు సహాయకుల యొక్క జీవనోపాధికి గండికొట్టే ప్రభుత్వ నిర్ణయంపైన అభ్యంతరం తెలిపారు.ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటం సహేతుకం కాదని దీనివల్ల ప్రజల్లో భద్రత కొరవడుతుందని పేర్కొన్నారు.ఈ నిర్ణయం వలన ప్రభుత్వానికి ఎంత మాత్రం ప్రయోజనం కలుగకపోగా,రిజిస్ట్రేషన్ మరియు అనుబంధ విభాగాల ద్వారా ఉపాధి పొందుతున్న కుటుంబాలు వీధినపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ప్రభుత్వం పునః సమీక్ష చేయాలని కోరారు.ప్రభుత్వ నిర్ణయంపై ఈనెల 31వ తేదీ వరకు పెన్ డౌన్ కొనసాగుతుందని,అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రంగు గుణశేఖర్,ప్రధాన కార్యదర్శి కెంగేరి నంద,జాయింట్ సెక్రెటరీ రెడ్డెప్ప యాదవ్,సభ్యులు సాయి శేఖర్ రెడ్డి,శివ ప్రసాద్,మచ్చా నారాయణ,నూర్,సాయిరాం,మునీంద్ర,దే వి,సుగుణ,డాక్యుమెంట్ రైటర్ పసుపులేటి రమేష్,సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.




## ట్రాక్టర్ డీకొని జర్నలిస్టు దంపతులకు తీవ్రగాయాలు

మదనపల్లె (ప్రజా సీమ) :

ట్రాక్టర్ ఢీకొని జర్నలిస్టు దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది.పోలీసుల కథనం మేరకు మదనపల్లికు చెందిన జర్నలిస్టు యుగంధర్ (చిన్న) ద్విచక్ర వాహనంలో తన భార్యను ఓ ఇంజనీరింగ్ కళాశాల నుండి మదనపల్లికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలోనే బైపాస్ రోడ్డులో ట్రాక్టర్ ఢీకొట్టి రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు.విషయం తెలుసుకున్న మిట్స్ వర్సిటీ సిబ్బంది మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.మదనపల్లె జిల్లా ఆసుపత్రి వద్దకి పెద్దఎత్తున పాత్రికేయ సోదరులు తరలివచ్చారు.



# హోంమంత్రి అనిత,మహిళా లోకానికి అంబటి క్షమాపణ చెప్పాలి






**- మాదిగ జాతిని కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఇన్చార్జి వై.రవీంద్ర మాదిగ హెచ్చరిక**

**- మదనపల్లెలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం**

మదనపల్లె (ప్రజా సీమ)

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకి వైయస్సార్సిపి అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అన్నమయ్య జిల్లా కో-ఇన్చార్జి రవీంద్ర మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి దుమ్ముచిన్న మాదిగలు డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అన్నమయ్య జిల్లా కో-ఇన్చార్జి వై.రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని అనిబిసెంట్ కూడలి నందు ఎంఆర్పిఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక మహిళా మంత్రిని నీకు సిగ్గు,శరం ఉంటే రాజీనామా చేయాలని,ఈ పదవిని పట్టుకొని ఊగులాడుతున్నావని అత్యంత హీనంగా,నీచమైన భావన వచ్చే విధంగా అంబటి రాంబాబు అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు మాదిగ జాతికి,యావత్ మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల మీద అధికార పార్టీని నిలదీసే హక్కు ఉంటుందని,కానీ ఒక మహిళా వ ం ం ్ర తి ా ఎ ె అహంకారపూరితంగా,అవమానకర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమన్నారు.ఈ విషయంపై వెంటనే వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకునే విధంగా,అలాగే బహిరంగ క్షమాపణ చెప్పించే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డి స్పందించకపోతే మాదిగ ప్రజలు,యావత్తూ మహిళా సమాజ ఆగ్రహానికి వైయస్సార్సీపి గురికాక తప్పదన్నారు.ఈ సమావేశంలో పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్,కో-ఇంచార్జ్ ముదివేటి శ్రీనివాసులు,మదనపల్లి ఎమ్మెస్పి టౌన్ ఇంచార్జ్ యర్రంవారిపల్లి రాజ,రామకృష్ణ,రఘు,రమణ,సత్తి,బాబు,త ంబళ్లపల్లె నియోజకవర్గం కో-ఇన్చార్జి జి.వెంకటప్ప,ఎమ్మార్పీఎస్ కలకడ మండల అధ్యక్షులు హరినాథ్,వాల్మీకిపురం మండల అధ్యక్షులు గంతా బాలకృష్ణ,ఎంఎస్పి పీలేరు మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం,సీనియర్ నాయకులు మురళి,పెద్దమండ్యం మండల అధ్యక్షులు వి.రాజేంద్ర,అధికార ప్రతినిధి సురేంద్ర,మాజీ మండల అధ్యక్షులు ఏ.రమణ,సదాశివ,శ్రీనివాసులు,నవీన్,గణే ంద్ర,సురేంద్ర మణికంఠ,తంబళ్లపల్లె మండల ఇన్చార్జి వేట వ ం ల్లి కా ం ్జ న , గో వి ది న్నె మల్లి,రమణప్ప,పీటీఎం మండల అధ్యక్షులు మబ్బు రామచంద్ర,కురబలకోట మండలం కో-ఇన్చార్జి దేగాని కుమార్,తెట్టు శశి కుమార్,రామసముద్రం మండలం ఎంఎస్పి ఇన్చార్జి కొండప్ప,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు,వెంకటేష్,నిమ్మనపల్లి శేఖర్,పుంగనూరు మండలం షోబుల్ల చిట్టి,జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వరుణ్ సాయికి ట్రిబుల్ ఐటీలో సీటు

పీలేరు ప్రజాసీమ :



అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని కోటపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి మలకుంట వరుణ్ సాయి ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ర్గుక్ట్ ) -- ట్రిబుల్ ఐటీ, ఇడుపులపాయలో ప్రవేశానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.వరుణ్ సాయి స్వస్థలం జాండ్ల గ్రామం. ఆయన తండ్రి ఎం. వాసు మాజీ సైనిక ఉద్యోగి. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వరుణ్ సాయి తన ప్రతిభతో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో సీటు సాధించడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా వరుణ్ సాయి తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమారుడు కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అతని విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వరుణ్ సాయి సాధించిన ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు

# బేటీ బచావో--బేటీ పడావోతో బాలికల సాధికారతకు బాట

## ఇన్చార్జి ఐసిడిఎస్ సిడిపిఓ సుగుణ

**సిద్ధవటం ప్రజా సీమ**

కడప ఐసీడీఎస్ అర్బన్ ఇన్‌చార్జి సీడీపీవో సుగుణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిద్ధవటం ఎగువపేటలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'బేటీ బచావో--బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల సంరక్షణ, విద్య, సాధికారతపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఇంచార్జ్ సీడీపీవో సుగుణ మాట్లాడుతూ, బాలికలను విద్యావంతులను చేయడం ద్వారా కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికలపై వివక్షను నిర్మూలించి, వారికి సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో--బేటీ పడావో పథకం ద్వారా బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.తల్లిదండ్రులు బాలికల చదువుకు ప్రోత్సాహం అందించి, బాల్య వివాహాలను అరికట్టేందుకు సహకరించాలని సూచించారు. అలాగే బాలికలపై జరిగే వేధింపులు, హింస వంటి ఘటనలను నిరోధించడంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా, పాఠశాల మధ్యలోనే చదువు మానివేయడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలన్నారు.విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీవిద్య,దీప ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




# గొర్లపల్లిలో విద్యుత్ సేవలపై ఎస్ఈ తనిఖీ

## ప్రజా సమస్యలకు పరిష్కారం -- భద్రత, నిర్వహణపై ఆదేశాలు

## కడప జిల్లా విద్యుత్ శాఖ అధికారిసోమ శ్రీనివాసులు

**కడప/చింతకొమ్మదిన్నె జూలై 21 (ప్రజా సీమ):**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమ శ్రీనివాసులు చింతకొమ్మదిన్నె మండలంలోని గొర్లపల్లి గ్రామాన్ని సందర్శించి విద్యుత్ సరఫరా వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు, సేవల నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, కనెక్షన్లు, లోడ్ పరిస్థితులను తనిఖీ చేసి గాలివానలు, వర్షాల కాలంలో అంతరాయాలు లేకుండా ముందస్తు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలను తాకరాదని ప్రజలకు సూచించారు.అనంతరం గొర్లపల్లి 33/11 కేవీ ఉపకేంద్రాన్ని పరిశీలించి పరికరాల పనితీరు, లోడ్ పరిస్థితులు, రక్షణ వ్యవస్థలను సమీక్షించారు. చింతకొమ్మదిన్నె పరిధిలోని ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్లను పరిశీలించి తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన ఎత్తుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతుల విద్యుత్ సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రసూల్‌పల్లిలోని సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను కూడా తనిఖీ చేశారు.సిబ్బందికి విద్యుత్ లైన్లకు తగిలే చెట్ల కొమ్మలను ముందస్తుగా తొలగించాలని, లూజ్ లైన్లను వెంటనే సరిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పగటి వేళల్లో వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిసేవ్య నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రరెడ్డి, చింతకొమ్మదిన్నె సహాయ ఇంజనీర్ వేణుగోపాల్, జూనియర్ ఇంజనీర్లు మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై ప్రత్యేక దృష్టి సారించాలి






## - మిట్స్ యూనివర్శిటీలో పరిశ్రమ అవగాహన కార్యక్రమం

## - హాజరైన క్యాప్‌జెమినీ సీనియర్ ఇంజినీర్ బి.సురేంద్ర రెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ)**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ ఏ.ఐ ఎంఎల్) విభాగాల ఆధ్వర్యంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ - భవిష్యత్‌కు సిద్ధమైన ఇంజినీర్ల నిర్మాణం అనే అంశంపై విద్యార్థులకు పరిశ్రమ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని క్యాప్‌జెమినీ సంస్థలో సీనియర్ డెవ్ఓప్స్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న బి.సురేంద్ర రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం వేగంగా పెరుగుతోందని,భవిష్యత్తులో సాంకేతిక రంగంలో రాణించాలంటే విద్యార్థులు కేవలం ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం మాత్రమే కాకుండా మెషిన్ లెర్నింగ్,డీప్ లెర్నింగ్,డేటా సైన్స్,క్లౌడ్ కంప్యూటింగ్ మరియు మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏ.ఐ నమూనాలను రూపొందించడం మాత్రమే కాకుండా వాటిని పరిశ్రమల్లో సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం, నిరంతరం మెరుగుపరచడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏ.ఐ ఇంజినీర్లు,మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు,డేటా సైంటిస్టులు,క్లౌడ్ ఏ.ఐ నిపుణుల ఉద్యోగాలకు ఎక్కువ ( ఎ ా ద , ా న ృ త ్ లభిస్తున్నదన్నారు. పైథాన్,మైక్రోసాఫ్ట్ అజురే,గూగుల్ క్లౌడ్ వంటి ఆధునిక సాధనాలపై ప్రావీణ్యం సాధించడం ద్వారా ప్రపంచ స్థాయి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతులు డాక్టర్ పద్మ,డాక్టర్ ఆర్.కల్పనా,కో-ఆర్డినేటర్ మనోజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నిష్పక్షపాత రూపకల్పనకు కృషి






## కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడి

**కాకినాడ జిలా (ప్రజా సీమ )**

అత్యంత పారదర్శకంగా, తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా జిల్లా ఓటర్ల కొత్త జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)-2026 ప్రక్రియలో భాగంగా కాకినాడ జిల్లాలో రూపొందించనున్న ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా, దోష రహితంగా సిద్ధం చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలను అందించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను ఆయన కోరారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కాకినాడ కలెక్టరేట్లో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -సర్ కార్యకలాపాలు, ఓటరు కేంద్రాల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన వంటి అంశాలను రాజకీయ పార్టీలు ప్రతినిధులకు కలెక్టర్ వివరాంచారు. ఈ కార్యక్రమాలు అన్నీ సజావు గా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్ ప్రక్రియను ఈ నెల 24 వరకూ ఎన్నికల సంఘం పొడిగించింది. ఇప్పటి వరకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఓటరు నమోదు పత్రాల పంపిణీ ప్రక్రియ 100 శాతం పూర్తైంది. 88.05 శాతం ఓటరు నమోదు పత్రాల డిజిటలేషన్ ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో 1,640 ఓటరు కేంద్రాల్లో 16,50,811మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రతీ ఇంటికి ఓటరు నమోదు పత్రాలను జావుగా పంపిణి చేసేందుకు బీఎల్వోలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు. అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని కలెక్టర్ వివరాంచారు.జూలై 24 అనంతరం పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ చేపడతాం. జిల్లాలో ఓటర్ల సౌలభ్యం దృష్ట్యా పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు హేతుబద్ధ ఆలోచించాం. హేతుబద్దీకరణలో భాగంగా ప్రతీ పోలింగ్ కేంద్రంలో 1,200 మంది ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకునేలా జిల్లాలో కొత్తగా మరో 184 ఓటరు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేసేందుకు అనుమతిని కోరుతూ ఎన్నికల సంఘానికి ప్రతిపాదించాం. ఇప్పటికే ఉన్న ఓట్ల కేంద్రాల్లో ఓట్లు వేసేందుకు అనువుగా లేని కేంద్రాలను అనువైన ఇతర భవనాల్లోకి మార్చేందుకు ప్రతిపాదిస్తామన్నారు. వీటిపై సలహాలు, సూచనలను తెలపాలని ఈ సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల నేతలను కలెక్టర్ కోరారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ఈ నెల 31 ప్రచురిస్తామని, ఆగస్టు 30 వరకు ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28 లోగా పరిష్కరించి అక్టోబర్ 3 న ఓటర్ల తుది జాబితాను ప్రచురించురిస్తామని వివరించారు. ఈ ఓటరు జాబితాను అత్యంత పారదర్శకంగా, తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా రూపొందించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్బారపు అప్పారావు (బిఎస్పి), చోడిశెట్టి రమేష్ (బీజేపీ), కణం ప్రసాద్ రావు (సీపీఎం), పోలిశెట్టి శ్రీనివాసు(ఐ.ఎన్.సీ), గదుల సాయి బాబా (టిడిపి), అడబాల సత్యనారాయణ (జనసేన), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ),ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, ఉప తాహసిల్దారు తేజ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహణ





## -రైతులకు వాతావరణ మార్పులు, పంటల బీమాపై అధికారుల సూచనలు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించే సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ. సీత రామ శర్మ, ఐ. సుధీర్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి డి. సంజీవ్ కుమార్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎ. సీత రామ శర్మ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మెట్ట ప్రాంత రైతులు తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలు, అపరాలు, రాగులు, కొర్రలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు.
సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి మాట్లాడుతూ, ప్రత్తి పంటకు వాతావరణ ఆధారిత పంటల బీమా నమోదు గడువు ఈ నెల 24-07-2026తో ముగుస్తుందని తెలిపారు. రైతులు ఎకరానికి రూ.2,000 చొప్పున మీ సేవా కేంద్రం లేదా ఏదైనా బ్యాంకు ద్వారా బీమా ప్రీమియం చెల్లించాలని సూచించారు. పంట నష్టం సంభవించినట్లయితే అర్హత కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.40,000 వరకు బీమా పరిహారం జమ అవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి వై. సోమరాజు శేఖర్, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సర్ -2026 ఎన్యూమరేషన్ ప్రక్రియకు మరో మూడు రోజులే.. ఓటర్లు వెంటనే ఫారాలు సమర్పించాలి కలకడ తాసిల్దార్ మహేశ్వరి బాయ్.

**కలకడ ప్రజాసీమ:**

అన్నమయ్య జిల్లా పీలేరు డివిజన్ పరిధిలోని కలకడ మండలంలోని ఓటర్లందరూ సర్ -2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులకు ( బి ఎల్ వో ) కు సమర్పించాలని కలకడ తహసీల్దార్ అధికారి మహేశ్వరి బాయి విజ్ఞప్తి చేశారు.ఆమె మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్ -2026 ఎన్యూమరేషన్ ప్రక్రియను జూలై 24, 2026 వరకు పొడిగించారని, ప్రస్తుతం గడువుకు కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లు ఆలస్యం చేయకుండా తమ వద్ద ఉన్న ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు.ఓటర్లకు కేటాయించిన బూత్ లెవల్ అధికారుల వివరాలు ఎన్యూమరేషన్ ఫారం పైభాగంలో అందుబాటులో ఉంటాయని, అవసరమైతే వారిని సంప్రదించి ఫారాలను సమర్పించవచ్చని తెలిపారు.సకాలంలో ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో ఓటరు జాబితాలో పేరు కొనసాగడంపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండవచ్చని, అందువల్ల ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ మహేశ్వరి భాయ్ కోరారు.



# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - వడ్డీపై రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - సింగల్ విండో ఛైర్మన్ గుత్తికొండ త్యాగరాజు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యమని మొలకలచెరువు సింగల్ విండో ఛైర్మన్ గుత్తికొండ త్యాగరాజు పేర్కొన్నారు.మంగళ వారం స్థానిక సింగిల్ విండో కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016వ సంవత్సరానికి మునుపు సహకార బ్యాంకులో రుణం తీసుకుని,ప్రస్తుతం అ రైతు మరణించి ఉంటే అ రైతు వారసులకు ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు.కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వడ్డీ రాయితీతో బ్యాంకు లోన్ చెల్లించి,తిరిగి కొత్తగా రుణాలు పొందవచ్చునని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసమే వడ్డీరాయితీని అందిస్తోందని,కావున ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీని అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని సహకార బ్యాంకు పురోభివృద్ధిలో భాగస్వాములై బ్యాంకుతోపాటు రైతుల అభివృద్ధికి మార్గం వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు మౌలా సాబ్,రవిచంద్ర,నాయకులు కె.వి రమణ,రవిచంద్రలు పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీచార్జి రాజ్యాంగ విరుద్ధం

## - విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం

## - మదనపల్లెలో ఏపీఎస్ జేఏసీ నాయకుల నిరసన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ (ఏపీఎస్ జేఏసీ) రాష్ట్ర కమిటీ ఆరోపించారు.ఈ సందర్భంగా మంగళవారం జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అవ్వడం మరియు దానిపై న్యాయం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీలో పార్లమెంట్ దగ్గర లాఠీఛార్జ్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు.ఏళ్ల తరబడి కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లితండ్రుల ఆశలపై పేపర్ మాఫియా నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం తమ గొంతుకను వినిపిస్తున్న విద్యార్థులు,విద్యార్థి సంఘాలు,యువతపై దాడులు చేయడం దారుణమని విమర్శించారు.ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీపై సిబిఐ విచారణలో తేలిన వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,విద్యార్థి,విద్యార్థినీల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని,పరీక్షలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించే వరకు భాధ్యతాయుతమైన విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.ఈ నిరసనలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వి.ఉత్తన్న,జిల్లా అధ్యక్షులు టి.గంగరాజు,నాయకులు ఇషాక్,శివశంకర్,జ్యోతీశ్వర్,మస్తాన్,ఇలియాజ్,జనార్దన్,యుగేష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవిలో లేకున్నా ప్రజాసేవ కొనసాగిస్తా

## మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పదవిలో లేకున్నా జీవితాంతం ప్రజాసేవకే అంకితమై పనిచేస్తానని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన తన చివరి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.తమ హయాంలో తాగునీరు, విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రతి గ్రామపంచాయతీలో రూ.40 నుంచి రూ.60 లక్షల వరకు వ్యయంతో సుమారు రూ.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. తాగునీటి సమస్యను అధిగమించామని పేర్కొంటూ, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలల నిర్వహణలో సరైన విధానం పాటించడం లేదని విమర్శించారు. గత తహసీల్దార్ భూ వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడి అర్హులకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ విద్యుత్, నీటి వృథాను నివారించేందుకు అవసరమైనప్పుడే మోటార్లను వినియోగించాలని ప్రజలకు సూచించారు. మండల అభివృద్ధికి ముద్దా వెంకటసుబ్బారెడ్డి రాజకీయాలకు అతీతంగా సహకరించారని కొనియాడారు.తహసీల్దార్ మురళి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, భూ సమస్యలు సహా ఏ సమస్య వచ్చినా పునఃసమీక్షించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సానే శేఖర్ మాట్లాడుతూ కరోనా కేసులు అక్కడక్కడ నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో రోజుకు 80 నుంచి



100 మంది రోగులకు సేవలు అందిస్తూ, 67 రకాల పరీక్షలు, 170 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి ఎంపీపీ అందించిన సహకారాన్ని అభినందించారు.పశువైద్యాధికారి సుదీష్ మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ పశువులు, కుక్కలు, పిల్లులకు అంటువ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఎంపీడీవో జయశ్రీ, మండల అధికారులు, వైద్యాధికారులు కలిసి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, వైద్యాధికారి అశ్విని చంద్ర, వైస్ ఎంపీపీ భోగా వెంకటరత్నమ్మ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దాపురం అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చినరాజప్ప కీలక చర్చలు

**కాకినాడ జిలా(ప్రజా సీమ)**

పెద్దాపురం శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**ప్రధానంగా చర్చించిన అంశాలు:**

పెద్దాపురం రూరల్ మండలం ఆనూరు--కొండపల్లి గ్రామం వరకు పుష్కర కాలువను పొడిగించి సాగునీరు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.
సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో 10 అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు.పెద్దాపురం--సామర్లకోట పట్టణాల సుందరీకరణలో భాగంగా ఏడీబీ రోడ్డులోని పెద్దాపురం జంక్షన్ రౌండబౌట్ ఆధునికీకరణ, సామర్లకోట నూతన ఫ్లైఓవర్ కింద (=ూఖ జవత్మిఎఅఎం ఎదురుగా) ఖాళీ స్థలాన్ని పచదనంతో కూడిన ప్రజా ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు.సామర్లకోట రూరల్ మండలం అచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బ్రహ్మానందపురంగామీణ) 2.0 హౌసింగ్ లేఅవుట్‌లో 1,802 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకు తక్షణ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ అన్ని ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సానుకూలంగా



స్పందించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, విద్య, సాగునీరు, తాగునీరు, గృహ నిర్మాణాలు, పట్టణ సుందరీకరణ వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరగా, అన్ని అంశాలను ప్రాధాన్యతతో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా అమలు దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# అక్రమ రవాణా,వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన సదస్సు





## - హాజరైన జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సమాజంలో పీడిత వర్గాల పట్ల జరుగుతున్న వెట్టిచాకిరీ,కార్మికుల అక్రమ రవాణాను సమూలంగా నిర్మూలించే దిశగా అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం వెట్టిచాకిరీ (నిర్మూలన) చట్టం - 1976 మరియు కార్మికుల అక్రమ రవాణా (ట్రాఫికింగ్ ఫర్ లేబర్) అనే కీలక అంశాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి మాట్లాడుతూ పేదరికం,నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని అమాయకులతో బలవంతంగా వెట్టిచాకిరీ చేయిస్తే ఉపేక్షించేది లేదని,అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మానవ అక్రమ రవాణా ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,బాధితులను గుర్తించి రక్షించడంతోపాటు నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా ప్రతి కేసును పకడ్బందీగా దర్యాప్తు చేయాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సదస్సులో ప్రత్యేకంగా పాల్గొన్న ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతోంది,క్షేత్రస్థాయిలో బాధితులను ఎలా గుర్తించాలి అనే పలు కీలక అంశాలను వివరించారు.పోలీసు శాఖ సమన్వయంతో వెట్టిచాకిరీ బాధితులను రక్షించి వారికి ఉచిత న ా ్య య ు ి న ా య ు ం అందించడంతోపాటు,ప్రభుత్వ పథకాల ద్వారా పునరావాసం కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఐజేఎం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.చట్టవిరుద్ధంగా కార్మికులను తరలించే బ్రోకర్ల వ్యవస్థను ఛేదించడంలో దర్యాప్తు అధికారులకు వారు మెలకువలు నేర్పించారు.ఈ ప్రతిష్టాత్మక అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్,సీఐలు,ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పథకంలో నెల్లూరు ఉత్పత్తులకు ప్రాధాన్యం


## ఉదయగిరి చెక్క వస్తువులు, పాటూరు చీరలకు ప్రత్యేక గుర్తింపు

## ప్రపంచ మార్కెటింగ్, ఎగుమతుల ప్రోత్సాహంపై కేంద్రం స్పష్టత

**నెల్లూరు జూలై 21(ప్రజా సీమ) :**

దేశంలోని ప్రతి జిల్లాలో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న ఒక జిల్లా--ఒక ఉత్పత్తి పథకం కింద శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించిన వివరాలపై నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులో ప్రశ్నలు లేవనెత్తారు. జిల్లా నుంచి ఎంపిక చేసిన ఉత్పత్తులు, వాటి ఉత్పత్తి, విక్రయాలు, ఉపాధి కల్పన, ఎగుమతులకు కేంద్రం అందిస్తున్న సహాయంపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల నుంచి మొత్తం 99 ఉత్పత్తులను ఈ పథకం కింద గుర్తించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. నెల్లూరు జిల్లా నుంచి ప్రాథమిక ఉత్పత్తిగా ఉదయగిరి చెక్క భోజన సామగ్రి, ద్వితీయ ఉత్పత్తిగా పాటూరు కాటన్ పట్టు చీరలు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.ఈ ఉత్పత్తుల ప్రచారం, విక్రయాల కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ ప్రదర్శనల్లో వీటికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం, పాటూరు చీరల తయారీలో సుమారు వంద మంది చేనేత కార్మికులు పనిచేస్తున్నారని, ఈ పథకం కింద గుర్తింపు పొందిన తర్వాత రూ.10.08 కోట్ల విలువైన ఉత్పత్తి నమోదైనట్లు వెల్లడించారు.ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ ఆన్‌లైన్ విక్రయ వేదికలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి డిజిటల్ మార్కెటింగ్‌కు అవకాశం కల్పించినట్లు తెలిపారు. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల సహకారంతో అంతర్జాతీయ కొనుగోలుదారులు--అమ్మకందారుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి చేనేత ప్రదర్శనల ద్వారా మార్కెటింగ్ ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు.దేశంలో సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతున్నాయని, నాణ్యమైన ఆక్వా ఉత్పత్తులకు ప్రత్యేక ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ మత్స్యకారులకు పడవలు, వలలు అందించడం, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం కల్పించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ పథకం కింద మరిన్ని ఉత్పత్తులను చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రస్తుతం కొత్త ప్రతిపాదనలు అందలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.



ప్రజాసీమ

# తల్లిదండ్రుల చరవాణిలో లీప్ యాప్ డౌన్లోడ్ చేయించాలి,





## మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి: ఎంఈవో అబ్దుల్ సత్తార్

**కంభం. జూలై 21(ప్రజా సీమ) :**

పాఠశాల విద్యార్థులతల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో లీప్యాప్డౌన్లోడ్చేసి లాగిన్అయ్యేలా యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (మెగా పిటిఎం 3.1)ను ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) అబ్దుల్ సత్తార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి ప్రాథమికతరగతులవిద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ.. చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరీక్షించి అభ్యసన సామర్థ్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు అభ్యసనంపై చూపుతున్న ఆసక్తి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంఈవో, జూలై 24న జరిగే మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల అభ్యసన పురోగతి, పాఠశాలఅభివృద్ధికార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు పూర్తిఅవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లీప్ యాప్ డౌన్‌లోడ్ చేయించి, వారి పేరుతో విజయవంతంగా లాగిన్ అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,సదరు ప్రక్రియలో తల్లికి వందనం నగదు జమవివరాలనుపరిశీలించవచ్చని చెప్పారు. లాగిన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగాపనిచేయాలనిసూచించారు. ఎ ాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించిన ఎంఈవో, ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన విద్యా సహకారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ,పాఠశాలవాతావరణంపై సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో , విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ వంట సిబ్బందిని అభినందించారు. ప్రతి రోజు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలనిసూచించారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని ప్రతి పాఠశాలలో అలంకరణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రదర్శనలు, తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలతో పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## అర్థవీడు మండల ఎంఈఓ-1 గా నియమితులైన వై.వి రావుకు ఘన సన్మానం

**కంభం. జూలై 21 (ప్రజా సీమ) :**

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్గావిధులునిర్వహిస్తున్న వై. వెంకటేశ్వరరావు, అర్థవీడు మండల ఎంఈఓ-1 ఎఫ్ ఏ సి గా నియమితులైన సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతరబృందంవై. వెంకటేశ్వరరావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పదోన్నతి పట్ల హర్షంవ్యక్తంచేసినఉపాధ్యాయులు,ఎంఈవోవైవెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఉజ్వల భవిష్యత్తుకై ఆకాంక్షించారు.



## మోక్షగుండం మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

**బేస్తవారిపేట. జులై 21 (ప్రజా సీమ) :**

మోక్షగుండంమరియుపందిళ్లపల్లి గ్రామాల్లో మండలవ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట వేసిన రైతులు తప్పకుండా ఈ- పంట నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పథకాల లబ్ధి కొరకు పంట నమోదు కొలమానం అని రైతులకి తెలిపారు. కంది, పత్తి,సజ్జ, మిరప ,నువ్వులు, మినుము ,వరి పంటలు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం నందు రైతులు స్వతహాగా గడువులోపు(పత్తి పంటకు 24/07/2026 చివరి తేదీ)నమోదు చేసుకోవాలని పంటలవారిగా ప్రీమియం వివరాలను రైతులకు వివరించారు. ఎల్నినోను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు రైతులు వాణిజ్య పంటలు కాకుండా నీటి ఎద్దడిని తట్టుకునే పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. యూరియా మరియు డిఏపి ఎరువులు పక్కదారి పట్టకుండా, విచక్షణ రహితంగా వాడకుండా ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి బెట్ట పరిస్థితులను అధిగమించడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ గురించి ఏపీ సీఎన్ఎఫ్ ప్రతినిధి ఎం వెలుగొండయ్య మాట్లాడుతూ విత్తన గుళి కలు,కషాయాల తయారీ మరియు ఉపయోగల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ గణేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పుట్టా శ్రీ లక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# 24 గంటల్లోనే దొంగతనం కేసు ఛేదించిన చందోలు పోలీసులు

## ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో చోరీ.. రూ.2.23 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం

**బాపట్ల, జూలై 21 (ప్రజా సీమ) ::**

చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రూ.2.23 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను చందోలు ఎస్ఐ కె. మాధవరావు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్లపాలెం గ్రామానికి చెందిన ముచ్చు సుబ్బారావమ్మ ఈ నెల 8న ఇంటికి తాళం వేసి వరి నాట్ల పనుల కోసం నల్గొండకు వెళ్లింది. ఈ నెల 19న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి, ఇంట్లో ఉన్న 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడును అపహరించారు. బాధితురాలు 20న చందోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చంద్రమౌళి సూచనలతో, బాపట్ల రూరల్ సీఐ బి. హరికృష్ణ పర్యవేక్షణలో, ఎస్ఐ కె. మాధవరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా మంగళవారం పిట్టలవానిపాలెం ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద బాధితురాలి గ్రామానికే చెందిన పిట్టు వెంకట శివారెడ్డి (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ.2,23,000 విలువైన 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రాథమిక విచారణలో నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది. కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ కె. మాధవరావు, హెడ్ కానిస్టేబుళ్లు వాకా



శ్రీనివాసరావు, డి. సోమయ్య, హోంగార్డు రామకృష్ణలను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. మాధవరావు మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.. సైబర్ ఉచ్చులో పడొద్దు: ఎస్ఐ బసవరాజు

**తర్లుపాడు జూలై 21(ప్రజా సీమ) :**

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎస్ఐ బసవరాజు మంగళవారం సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం ఆడ, మగ సమానం

## పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై కలెక్టర్ రాజబాబు సమీక్ష -- అక్రమ లింగ నిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు

**ఒంగోలు, జూలై 21 (ప్రజా సీమ) :**

లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి అక్రమాలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజబాబు హెచ్చరించారు.

మంగళవారం ప్రకాశం భవన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ పి. రాజబాబు అధ్యక్షత వహించగా, జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన, ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం--1994 అమలును సమీక్షించినట్లు తెలిపారు. స్కానింగ్ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు అవసరమైన చోట డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్న మండలాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్కానింగ్ కేంద్రాల్లో సేవల రేట్ల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడపిల్లల పట్ల వివక్ష, మూఢనమ్మకాలు, సామాజిక అపోహలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని వైద్యశాఖ ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయాలని, భ్రూణహత్యలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీ, పురుషులు సమాజంలో



సమానమేనని, ప్రతి ఆడ శిశువు జననం కుటుంబానికే కాక సమాజానికీ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, లింగ ర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు, కొత్త కేంద్రాల అనుమతులు, రెన్యువల్స్, మోడిఫికేషన్లపై వివరించారు. టంగుటూరు మరియు మద్రిపూడి మండలాల్లో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నందున అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బెల్లం నర్సింహారావు, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి కె.ఏ. రాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎస్‌బీఐ రుణ సహకారంతో నూతన ఆటోల పంపిణీ

## రుణమేళా ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్న ఎన్డిఏ ప్రభుత్వం

### - నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట, జులై 21 (ప్రజా సీమ) ::**



ఈ నెల 17న నరసరావుపేటలో నిర్వహించిన భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ (రుణ వితరణ) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట క్రిస్టియన్‌పాలెంలోని ఐదుగురు లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణ సహకారంతో నూతన సిఎన్జి ఆటోరిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం రుణ సహకారంతో ఆటోలు పొందిన లబ్ధిదారులతో కలిసి క్రిస్టియన్ పాలెం నుంచి పల్నాడు బస్టాండ్ సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జూలై 17న నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించిన క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద రుణమేళాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ఆ కార్యక్రమంలో సుమారు 1.03 లక్షల మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. చిరు, చిన్న వ్యాపారులు, కౌలు రైతులు, వ్యవసాయదారులు, పండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు, చిన్న కిరాణా దుకాణాల యజమానులు తదితరులు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు భద్రత లేదా గ్యారంటీ లేకుండానే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి బదులుగా బ్యాంకులే ప్రజల వద్దకు చేరే విధంగా ఆర్థిక సేవలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. క్రిస్టియన్‌పాలెంలో మొత్తం 19 ఆటోలకు రుణాలు మంజూరు చేయగా తొలి విడతగా 5 ఆటోలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆటో డ్రైవర్లను యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఎస్‌బీఐ ద్వారా రూ.686 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంస్థ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.1 కోటి మంజూరు చేసి లింగముంట్లలోని ఒక పాఠశాలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార



తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన్', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు.సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ / సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో స్వాతంత్ర్య దినోత్సవ సెలవులను లక్ష్యంగా చేసుకుని ఈ రెండు సినిమాలు నేరుగా పోటీ పడనున్నాయి. మొదట 'విశ్వనాథ్ / సన్స్' చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అనంతరం నయనతార నటించిన 'హాయ్' మూవీ మేకర్స్ కూడా అదే తేదీని రిలీజ్ డేట్‌గా ప్రకటించడంతో బాక్సాఫీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది. 'హాయ్' చిత్రానికి లోకేష్ కనగరాజ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన విష్ణు ఏడవన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కవిన్ హీరోగా నటిస్తుండగా, కె. భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు, వీటీవీ గణెశిష్, సత్యన్, అమృత శ్రీనివాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు 'విశ్వనాథ్ / సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన హృద్యమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఒకవైపు ఫ్యామిలీ డ్రామాతో సూర్య, మరోవైపు రొమాంటిక్ కామెడీతో నయనతార ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఎలా ఉండబోతుందనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్‌లో తమిళ సినీ పరిశ్రమలో ఈ క్లాష్ హాట్ టాపిక్‌గా మారింది.



## ఎన్టీఆర్,త్రివిక్రమ్ గాడ్ ఆఫ్ వార్


### హీరోయిన్‌గా కియారాపై చర్చ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. నటుడు సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం.



## టాక్సిస్ నుంచి మనసాగదే.. పాట విడుదల

యశ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక్' గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 26న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'మనసాగదే.. ' అంటూ సాగే పాటను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. తనిష్ బాగ్చి, అర్సాన్ నిజామి, ఫహీమ్ అబ్దుల్లా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. యశ్‌తో (జజీబర) పాటు, నయనతార, కియారా అడ్వాణీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్‌లు ఈ మూవీలో నటిస్తున్నారు ఓ సరికొత్త యాక్షన్ డ్రామాగా గీతూ మోహన్ దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు అర్థమవుతోంది.



## రామ్‌చరణ్‌తో సుకుమార్ మూవీ

### హీరోయిన్‌గా రష్మిక అంటూ ప్రచారం



క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

## 'ఓకూ' పేరుతో న్యూట్రిషన్ కంపెనీని ప్రారంభించిన సాక్షి అగర్వాల్

నాణ్యమైన పోషకాహార ఉత్పత్తులను అందించడమే లక్ష్యమని వెల్లడి తన కంపెనీకి తానే బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటం గర్వంగా ఉందన్న సాక్షి దక్షిణాది సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్, ఇప్పుడు వ్యాపార రంగంలోకీ శ్రద్ధ తీసుకున్నట్లు వెల్లడించారు.ప్రజల నమలా న్యూట్రిషన్ బ్రాండ్లకు సినీ ప్రముఖులుకు తానే స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో లతో ఎంత శైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు.

